తపస్య సంవత్సరము 01.08.2015

## సంపూర్ణ త్యాగము - 1

**1. స్వమానము –** నేను పదమాపదమ్ భాగ్యశాలిని.

– ఉదయం లేవగానే ఇలా ఆలోచించండి – నా అంతటి భాగ్యశాలి ఈ ప్రపంచంలో మరెవ్వరూ లేరు... భగవంతుడు నాపై రాజీ అయ్యారు... వారు తమదంతా నాపై అర్పిస్తున్నారు... స్వయంగా భగవంతుడే నాకు రోజూ గుడ్ మార్నింగ్ మరియు గుడ్ నైట్ చెప్తున్నారంటే నేనెంత అదృష్టవంతుడిని...నా తల్లి, తండ్రి, బంధువు, సఖుడు, శిక్షకుడు, సద్గురువు అన్నీ వారే... భగవంతుడి పాలన పొందడంకన్నా పెద్ద భాగ్యము ఇంకేముంటుంది...

**2. యోగాభ్యాసం –**

1. నేను మాస్టర్ జ్ఞాన సూర్యుడిని. జ్ఞాన సూర్యుడు నా కళ్ళ ఎదురుగా ఉన్నారు... వారి రంగురంగుల కిరణాలు నాపై పడుతున్నాయి... నేను వారి కిరణాలను నాలో నింపుకుని పూర్తి విశ్వంలోకి వ్యాప్తి చేస్తున్నాను...
2. నేను ఆత్మను ఈ దేహంలో అవతరించాను... సృష్టి పరివర్తనా కార్యం కోసం నేను అవతరించాను... అందుకే సృష్టిలోని ఏ నెగిటివిటీ నాపై ప్రభావం చూపలేదు...
3. **అశరీరిగా అయ్యే అభ్యాసము –** రోజంతటిలో మధ్య మధ్యలో అశరీరిగా అయ్యే అభ్యాసం చెయ్యండి... బాబా ఈ అభ్యాసంపై విశేషమైన అటెన్షన్ ఇప్పించారు... కావున అందరూ ఈ అభ్యాసాన్ని చెయ్యవలసిందే...

**3. ధారణ - త్యాగము**

– మనం మన వృత్తిలో త్యాగ భావనను నింపుకోవాలి. మనకున్న గొప్ప లక్ష్యాన్ని చేరుకునే మార్గంలో ఏ విషయాలు ఆటంకాలుగా వచ్చినా వాటిని వెంటనే త్యాగం చెయ్యాలి. కర్మేంద్రియాల రసాన్ని, కోరికలు మరియు కామనలను, వ్యర్థాన్ని వినాలన్న ఆసక్తిని త్యాగం చేసి సాత్వికత నిండిన అలౌకిక జీవితాన్ని సొంతం చేసుకోవాలి.

**4. స్వచింతన -**

– ఎక్కడ త్యాగ బలం ఉంటుందో అక్కడే శ్రేష్ఠ తపస్సు జరుగుతుంది. ఎక్కడ త్యాగము మరియు తపస్సు ఉంటాయో అక్కడే సేవ కూడా సహజంగా సఫలతను పొందుతుంది. త్యాగంతో ముఖంలో తేజస్సు వస్తుంది మరియు తపస్సు అన్ని సమస్యలను పరిష్కరిస్తుంది. దీనితోటే సేవలలో నిర్విఘ్నంగా సఫలత కూడా లభిస్తుంది. ఈ మూడింటికీ పరస్పరంలో చాలా గాఢానుబంధం ఉంది. త్యాగము లేకపోతే తపస్సు లేదు, తపస్సు లేకపోతే సేవ చాలా కఠినమవుతుంది. కావున లోతుగా స్వచింతన చేస్తూ 'నా జీవితం త్యాగము మరియు తపస్సుతో నిండి ఉందా' అని పరిశీలించుకోండి.

**5. తపస్వీల కొరకు –** ఓ విశ్వ శ్రేష్ఠ ఆత్మల్లారా! నీవు త్యాగవృత్తిని అలవర్చుకుని ప్రపంచంలో వైరాగ్యపు అలను వ్యాపింపజేయాలి. నీవు ఈ సృష్టికి ఆధారమూర్తివి. నీ వైరాగ్యము అనేక ఆత్మలను బంధనాల నుండి ముక్తి చేస్తుంది. నీ త్యాగము అనేకుల భాగ్యాన్ని తయారు చేస్తుంది. కావున గుర్తుంచుకో, రాజయోగము అంటే నాదంటూ ఏమీ లేదు. రాజయోగము అంటే సంపూర్ణ బెగ్గర్(భిక్షకుడు) గా కావడము. ఎవరైతే ఇప్పుడు సంపూర్ణ బెగ్గర్‌గా అవుతారో అంటే సంపూర్ణ త్యాగిగా అవుతారో, వారే భవిష్యత్తులో విశ్వానికి అధికారిగా అవుతారు. అందుకే సంపూర్ణ త్యాగిగా కండి.